# యోహాను సువార్త 21వ అధ్యాయము

## యేసు తిబెరియ సముద్రము దగ్గర కనబడుట

అటు తరువాత యేసు తిబెరియ సముద్ర తీరమున శిష్యులకు మరల తన్ను ప్రత్యక్షపరచుకొనెను. ఆయన తన్ను ప్రత్యక్షపరచుకొనిన విధమేదనగా – 2 సీమోను పేతురును, దిదుమ అనబడిన తోమాయు, గలిలయలోని కానా అను ఊరివాడగు నతనయేలును, జెబెదయి కుమాళ్లును, ఆయన శిష్యులలో మరి ఇద్దరును కూడియుండిరి. 3 సీమోను పేతురు – నేను చేపలు పట్టబోదును అని వారితో అనగా, వారు – మేమును నీతో కూడ వచ్చెదమనిరి, వారు వెళ్ల దోనె ఎక్కిరి కాని ఆ రాత్రి ఏమియు పట్టలేదు. 4 సూర్యోదయ మగుచుండగా యేసు దరిని నిలిచెను, అయితే ఆయన యేసు అని శిష్యులు గుర్తుపట్టలేదు. 5 యేసు – పిల్లలారా, భోజనమునకు మీ యొద్ద ఏమైన ఉన్నదా? అని వారిని అడుగగా, 6 లేదని వారాయనతో చెప్పిరి. అప్పుడాయన – దోనె కుడిప్రక్కను వల వేయుడి మీకు దొరుకునని చెప్పెను గనుక వారాలాగు వేయగా చేపలు విస్తారముగా పడినందున వల లాగలేకపోయిరి. 7 కాబట్టి యేసు ప్రేమించిన శిష్యుడు – ఆయన ప్రభువు సుమీ అని పేతురుతో చెప్పెను. ఆయన ప్రభువని సీమోను పేతురు విని, వస్త్రహీనుడైయున్నందున్న పై బట్టవేసి సముద్రములో దుమికెను. 8 దరి ఇంచుమించు ఇన్నూరు మూరల దూరమున్నందున తక్కిన శిష్యులు చేపలు గల వల లాగుచు ఆ చిన్న దోనెలో వచ్చిరి. 9 వారు దిగి దరికి రాగానే అక్కడ నిప్పులును వాటి మీద ఉంచబడిన చేపలును రొట్టెయు కనబడెను. 10 యేసు – మీరిప్పుడు పట్టిన చేపలలో కొన్ని తీసికొని రండని వారితో చెప్పగా, 11 సీమోను పేతురు దోనె ఎక్కి వలను దరికి లాగెను అది నూటఏబదిమూడు గొప్ప చేపలతో నిండియుండెను 12 చేపలు అంత విస్తారముగా పడినను వల పిగులలేదు. యేసు – రండి భోజనము చేయుడని వారితో అనెను. ఆయన ప్రభువని వారికి తెలిసినందున – నీవెవడవని శిష్యులలో ఎవడును ఆయనను అడుగ తెగింపలేదు. 13 యేసు వచ్చి ఆ రొట్టెను తీసికొని వారికి పంచిపెట్టెను. ఆలాగే చేపలను కూడ పంచిపెట్టెను. 14 యేసు మృతులలోనుండి లేచిన తరువాత శిష్యులకు ప్రత్యక్షమైనది ఇది మూడవసారి.

## యేసు పేతురుతో చెప్పిన చివరి మాటలు

15 వారు భోజనముచేసిన తరువాత యేసు సీమోను పేతురును చూచి – "యోహాను కుమారుడవైన సీమోనూ, వీరికంటె నీవు నన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా?" అని అడుగగా, అతడు – అవును ప్రభువా, నేను నిన్ను ప్రేమించుచున్నానని నీవే ఎరుగుదువని ఆయనతో చెప్పెను యేసు – నా గొఱ్ఱెపిల్లలను మేపుమని అతనితో చెప్పెను. 16 మరల ఆయన – "యోహాను కుమారుడవైన సీమోనూ, నన్ను ప్రేమించుచున్నావా?" అని రెండవసారి అతనిని అడుగగా, అతడు – అవును ప్రభువా, నేను నిన్ను ప్రేమించుచున్నానని నీవే ఎరుగుదువని ఆయనతో చెప్పెను? ఆయన – నా గొఱ్ఱెలను కాయుమని చెప్పెను. 17 మూడవసారి ఆయన – "యోహాను కుమారుడవైన సీమోనూ, నన్ను ప్రేమించుచున్నావా? అని అతనిని అడిగెను. నన్ను ప్రేమించుచున్నావా అని మూడవసారి తన్ను అడిగినందుకు పేతురు వ్యసనపడి– ప్రభువా, నీవు సమస్తము ఎరిగినవాడవు, నిన్ను ప్రేమించుచున్నానని నీవే ఎరుగుదువని ఆయనతో చెప్పెను. 18 యేసు – "నా గొఱ్ఱెలను మేపుము. నీవు యౌవనుడవై యుండినప్పుడు నీ అంతట నీవే నడుము కట్టుకొని నీ కిష్టమైన చోటికి వెళ్లుచుంటివి నీవు ముసలివాడవైనప్పుడు నీ చేతులు నీవు చాచుదువు, వేరొకడు నీ నడుము కట్టి నీ